సమన్వయంతో కలిసి పనిచేద్దాం

-అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయ సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బి.బాలస్వామి

సమావేశంలో మాట్లాడుతున్న ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బి.బాలస్వామి, ఇతర అధికారులు, ఛే నెంబర్ ఫ్లైఓవర్ వద్ద గణేష్ నిమజ్జన రూట్ కోసం పరిశీలన చేస్తున్న డీసీపీ, అధికారులు

అంబర్‌పేట, ఆగస్టు 28: అందరం సమన్వయంతో కలిసి పని చేసి గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతమయ్యేలా చేద్దామని ఈస్ట్‌జోన్ డీసీపీ డా.బి.బాలస్వామి అన్నారు. ఈస్ట్ జోన్ అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్న వివిధ ప్రభుత్వ విభాగాల ఉన్నతాధికారులు, అధికారులతో అంబర్‌పేటలోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్‌హాల్‌లో సమన్వయ సమావేశం(కో-ఆర్డినేషన్ మీటింగ్) బుధవారం జరిగింది. ఈ సమావేశంలో సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవికిరణ్, డీసీ మారుతీ దివాకర్, ట్రాఫిక్ డీసీపీ అశోక్‌కుమార్, సికింద్రాబాద్ డీసీ సుభాష్, జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, ఎలక్ట్రిసిటి, వాటర్‌వర్క్స్, ట్రాన్స్‌కో, ట్రాఫిక్ విభాగాల అధికారులు పాల్గొన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ఒక్కో డిపార్ట్‌మెంట్ వ్యక్తిగతంగా కాకుండా అందరం కలిసి సమన్వయంతో పనిచేస్తేనే నవరాత్రి ఉత్సవాలు విజయవంతమవుతాయన్నారు. అనంతరం అధికారులందరూ శ్రీరమణ చౌరస్తా వద్ద జరుగుతున్న ఫ్లై ఓవర్ పనులను పరిశీలించారు. గణేష్ నిమజ్జనం వరకు కింద రోడ్డును సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.



నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పొత్కన్ సంతోష్‌కుమార్,మంజులత దంపతుల కుమారుడు శ్రవణ్‌కుమార్ వివాహం గ్రీహితతో అంబర్‌పేటలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం వైభవంగా జరిగింది. ఈ వివాహానికి స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, గోల్నాక మాజీ కార్పొరేటర్ కాలేరు పద్మ , ప్రముఖ న్యాయవాది కాలేరు మణికంత, పలువురు ప్రజాప్రతినిధులతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. – కాచిగూడ,ఆగస్టు 28 :

ఉట్ల కార్యక్రమంలో..

అభిషేక్ అధ్వర్యంలో చెప్పల్‌బజార్‌లో బుధవారం ఉట్ల కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ హాజరై ఉట్ల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్,ధరమ్‌పాల్, సత్యపాల్, విజయ్‌పాల్,రాజ్‌పాల్, ఓంప్రకాశ్, రవియాదవ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. – కాచిగూడ,ఆగస్టు 28

సెప్టెంబర్ 1న ఉపన్యాసం, పురస్కారం ప్రదానం

తెలుగు యూనివర్సిటీ, ఆగస్టు 28: అభినయదర్పణ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ప్రముఖ నాట్య గురువు ప్రొఫెసర్ డాక్టర్ భాగవతుల సేతురామ్ నేతృత్వంలో నాట్య ప్రస్థానంలో నృత్య రూపకల్పన అనే అంశంపై సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవ రాయ తెలుగు భాషా నిలయం ఆడిటోరియంలో ఉదయం 10 గంటలకు ఉపన్యాసం ఉంటుందని అభినయ డైరెక్టర్ వోలేటి రంగమణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భాగవతుల సేతురామ్ శిష్య బృందంచే నృత్య ప్రదర్శన ఉండునట్లు వెల్లడించారు.

● సుల్తాన్‌బజార్‌లో గల శ్రీకృష్ణదేవ రాయ తెలుగు భాషా నిలయంలో సాయంత్రం 6 గంటలకు ప్రముఖ రచయిత్రి రమా మేల్కొటెకు రావి చెట్టు లక్ష్మీనర్సమ్మ స్మారక పురస్కారం ప్రదానం చేయనున్నట్లు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి. ఉడయవర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భాషా నిలయం వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కె.వి రమణాచారి తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

శాంతి,భద్రతల

పరిరక్షణకు కృషి

కోరని సునీల్ (కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్)

ఆబిడ్స్, ఆగస్టు 28 : అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేస్తూ శాంతి,భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని కుల్సుంపురా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కోరని సునీల్ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తుండటంతో తాము ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామని చెప్పారు. ఇటీవల జరిగిన బదిలీలలో కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా వచ్చిన సునీల్ బుధవారం విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం శాంతి,భద్రతల పరిరక్షణకు పకడ్బందీగా పనిచేస్తామన్నారు. సిబ్బందిని సమన్వయం చేస్తూ బస్తీలలో ముమ్మరంగా గస్తీ నిర్వహిస్తూ అసాంఘిక శక్తుల ఆగడాలకు అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు.

మైనార్టీల విద్యాభివృద్ధికి కృషి

విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేస్తున్న హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

ఆబిడ్స్ /మెహిదీపట్నం ఆగస్టు 28: మైనార్టీల విద్యాభివృద్ధికి కృషి చేస్తామని ఎంఐఎం పార్టీ అధ్యక్షులు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. బుధవారం ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు,కార్వాన్,యాకుత్‌పురా, చార్మినార్ ఎమ్మెల్యేలు కౌసర్‌మొహినుద్దీన్,జాఫర్ హుస్సేన్ మెరాజ్,మీర్ జుల్ఫికర్ అలీ,ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ఖాద్రిలు కలిసి విద్యార్థులకు బ్యాగులను పంపిణీ చేశారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనుల మరమ్మతుకు కృషి

అంబర్‌పేట, ఆగస్టు 28: డ్రైనేజీ పైప్‌లైన్ మరమ్మతులను వెనువెంటనే చేయిస్తున్నట్లు అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని చెన్నారెడ్డినగర్ సి బ్లాక్‌లో పగిలిపోయిన డ్రైనేజీ పైప్‌లైన్, మంచినీటి పైప్‌లైన్ లను అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు.

పోస్టాఫీస్ పథకాలపై అవగాహన

కాచిగూడ,ఆగస్టు 28: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని న్యూ నల్లకుంట పోస్ట్‌మాస్టర్ రాజేశ్వర్‌రావు అన్నారు.నల్లకుంట డివిజన్ కార్యాలయంలో వివిధ పోస్టాఫీస్ పథకాలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని పలు పథకాల్లో 120 మంది సభ్యులుగా చేరారు.ఈ సందర్భంగా పోస్ట్‌మాస్టర్ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ టాటా, బజాజ్, అదిత్యబిర్లా,స్టార్‌హెల్త్ తదితర కంపెనీల ఒప్పందంతో అనేక పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ మెన్లు కృష్ణచారి, అంకయ్య,నరేశ్, శివ, మనిశ్, రాహుల్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీస్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోస్ట్‌మాస్టర్ రాజేశ్వర్‌రావు

ఎస్.వి రామారావు సినీ విజ్ఞాన విశారధుడు

ఎస్.వి రామారావు దంపతులను సత్కరిస్తున్న డాక్టర్ కె.వి రమణాచారి

రవీంద్రభారతి,ఆగస్టు 28: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,భాషా సాంస్కృతిక శాఖ , కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలో ఎస్.వి రామారావు 85వ జన్మదినం సందర్భంగా వ్యాఖ్యాలతలు ఆశాలత, ఎ.మురళీకృష్ణ, ఎం.దక్షణమూర్తి, డా.వీవీ రామారావులను సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు (ఐఎఎస్ఆర్)డాక్టర్.కె.వి రమణాచారి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఎస్.వి రామారావును ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ రమణాచారి మాట్లాడుతూ ఎస్.వి రామారావు సినీ విజ్ఞాన విశారధుడని ఆయన ఎన్నో సినీమాల్లో వినూత్న పాత్రలు చేసిన నటుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కిన్నెర కార్యదర్శి ముద్దాళి రఘురామ్, లంక్షా లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

31న మెగా జాబ్ ఫెయిర్

అబిడ్స్, ఆగస్టు 28 : నిరుద్యోగ అభ్యర్థులు ఉద్యోగాలను సాధించాలనే సంకల్పంతో ఈ నెల 31న మాసాబ్‌ట్యాంక్‌లోని ఖాజా మాస్టన్ ఫంక్షన్‌హాల్‌లో మెగా జాబ్ ఫెయిర్-2024ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు డెక్కన్ బ్లూస్టార్స్ చైర్మన్ మన్నన్‌ఖాన్ ఇంజినీర్ పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ జాబ్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. పదవ తరగతి నుంచి డిగ్రీ వరకు చదువుకున్న వారు అర్హులన్నారు. దాదాపు 70 కంపెనీల ప్రతినిధులు హాజరు కాను న్నట్లు పేర్కొన్నారు. అర్హులైన నిరు ద్యోగులు హాజరుకావాలన్నారు. అదే విధంగా పలు కంపెనీలు వర్క్ ఫ్రమ్ హోం ఉద్యోగాలను కూడా ఇవ్వనున్నాయన్నారు. ఆసక్తి గల వారు 8374315052 నెంబర్‌లో సంప్రదించాలని మన్నన్‌ఖాన్ ఇంజినీర్ తెలిపారు.

చెరువులు,నాలాల విధ్వంసంపై విచారణ చేపట్టాలి

సమావేవంలో మాట్లాడుతున్న బాల్‌రాజ్ గౌడ్

చిక్కడపల్లి, ఆగస్టు 28: సమైక్యాంధ్రలో, తెలంగాణ ఏర్పాటు తర్వాత చెరువులు, నాలాల విధ్వంసంపై ప్రత్యేక విచారణ చేపట్టాలని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. బుధవారం చిక్కడపల్లిలోని కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్,వర్కింగ్ చైర్మన్ యెలికట్టే విజయ్‌కుమార్ గౌడ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. హైడ్రాకు తమ కమిటీ మద్దతు ఇస్తుందని వెల్లడించారు. హైడ్రా ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావు లేకుండా కూల్చివేతలను చిత్తశుద్ధితో కూల్చివేయాలని అన్నారు.

హైడ్రా పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రామా

చిక్కడపల్లి,ఆగస్టు 28: హైడ్రాతో పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రామా చేస్తున్నారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా(అథావలే) నాయకులు అన్నారు.బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బైగళ్ల నాగేశ్వర రావు, రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పసువుల రవికుమార్, వై. రత్నప్రసాద్‌లు మాట్లాడారు. హైడ్రా పేరుతో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రామా చేస్తున్నారని, అక్రమలకు అనుమతి ఇచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. పార్టీ బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందులో భాగంగా జిల్లా ,మండలాల కమిటీలు ప్రకటించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కొంపల్లి ప్రభుదాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రావణ్, గోరక్ సింగ్, దీవా, స్నేహలత, రోజారాణి పాల్గొన్నారు.

మిలటరీ క్వార్టర్స్ క్రమబద్ధీకరణను వెంటనే పూర్తి చేయాలి

హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో మాట్లాడుతున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం, ఆగస్టు 28 : ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడానికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ సమావేశమయ్యారు. కార్వాన్ నియోజకవర్గంలోని టోలిచౌకి ఎండీలైన్స్‌లో ఉన్న మిలటరీ క్వార్టర్స్ క్రమబద్ధీకరణకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి స్పందించిన కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

జోనల్ కమిషనర్‌తో..

కార్వాన్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు తక్షణం పూర్తి చేయాలని,నూతన అభివృద్ధి పనులకు మంజూరు ఇవ్వాలని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతికి ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు బుధవారం జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే సమావేశమై పలు పెండింగ్ పనుల గురించి చర్చించారు. అంతే కాకుండా కాంట్రాక్టర్లు పనులు సరిగా చేయడం లేదని, దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు.

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను బహూకరిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

రవీంద్రభారతి, ఆగస్టు 28: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసి ప్రతిభా పురస్కారాలు ఇవ్వడంతో మరింత ఉత్సాహంతో చదువుల్లో రాణిస్తారని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం గుర్తింపు పాఠశాలల, మేనేజ్‌మెంట్ పాఠశాలల ఆధ్వర్యంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విచ్చేసి విద్యార్థులకు పురస్కారాలను బహూకరించారు.ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా విద్యాధికారి ఆర్.రోహిణి, డీఎస్సీ రత్నం, గుర్తింపు పాఠశాలల అధ్యక్షుడు ఎం. ఆగస్టిన్, జనరల్ సెక్రటరీ పి. సుధాకర్ పాల్గొన్నారు.

ఉస్మానియాకు నూతన భవనం నిర్మాణం

మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ హర్షం

సుల్తాన్‌బజార్, ఆగస్టు 28: గోషామహల్‌లో ఉస్మానియా దవాఖాన నూతన భవన నిర్మాణంపై దవాఖాన మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ బి నాగేందర్ బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఆధునిక సదుపాయాలతో నూ తన భవనం నిర్మించేందుకు ప్రభుత్వం సంకల్పించడం అభినందనీయమన్నా రు.ఈ దవాఖానలో సూపర్ స్పెషలిటీ వైద్యుల పర్యవేక్షణలో పేద రోగులకు కార్పొరేట్‌కు ధీటుగా నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు నూతన భవనం ఎంతగానో దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ధైవ చింతనతో సమస్యలు పరిష్కారం

ప్రవచనం బోధించిన ప్రముఖ సహస్రావధాని, పద్మ శ్రీ పురస్కార గ్రహీత గరికపాటి నరసింహ రావును సన్మానిస్తున్న భక్తులు

కార్వాన్, ఆగస్టు 28 : ప్రతి మనిషి తమ జీవితంలో ధైవ చింతనతో ముందుకు నడవాలని తద్వారా దైవానుగ్రహంతో పాటు వ్యక్తిగత సమస్యలను అధిగమించవచ్చని ప్రముఖ సహస్రావధాని, పద్మ శ్రీ పురస్కార గ్రహీత గరికపాటి నరసింహ రావు పేర్కొన్నారు. గుడిమల్కాపూర్ డివిజన్ తాళ్ళగడ్డ హనుమాన్ ఆలయ ప్రాంగణంలోని శ్రీ గాయత్రీ మాత ఆలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గాయత్రీ మాత విశిష్టత పై ఆయన భక్తులకు ప్రవచనం భోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైవ భక్తితో పాటు అన్యాయాన్ని ఎదిరించే శక్తిగా కూడా ఎదగాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రకాష్, నాగమణి, దుర్గాదాస్ యాదవ్, రాజ్‌గోపాల్ యాదవ్‌లు గరికపాటిని సన్మానించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఉస్మానియా దవాఖానను సందర్శించి పరిసరాలను పరిశీలిస్తున్న డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్,దవాఖాన ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాఫేష్ , వైద్యులు

సుల్తాన్‌బజార్,ఆగస్టు 28: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాయక్ పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం ఆయన ఉస్మానియా దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాఫేష్ సహాయ్,ఆర్ఎంవో-1 డాక్టర్ జయక్రిష్ణ,ఆర్ఎంవోలు డాక్టర్ ఎండీ రఫీ,డాక్టర్ సిద్ధిఖీ,అసిస్టెంట్ డైరెక్టర్ నెహ్రూ నాయక్,వివిధ విభాగాల వైద్యులతో కలిసి దవాఖానలోని పలు విభాగాలను సందర్శించారు.ఔట్ పేషెంట్ బ్లాక్‌లోని క్యాజువాల్టీ,కులీ కుతుబ్‌షా బ్లాక్‌లోని రక్త నిధి కేంద్రం,సెంట్రల్ డ్రగ్ స్టోర్,వంట శాల,పలు రోగ నిర్ధారణ కేంద్రాలను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వివిధ రోగాలతో చికిత్స నిమిత్తం దవాఖానకు వచ్చే పేద రోగులకు అందజేస్తున్న వైద్య సేవల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలుతుండటంతో చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

బొగ్గులకుంట యూపీహెచ్‌సీలో..

సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి అన్నారు.ఈ మేరకు బుధవారం గోషామహల్ సర్కిల్ పరిధిలోని బొగ్గులకుంట యూపీహెచ్‌సీలో ఆయన నాంపల్లి తహశీల్దార్ ప్రేమ్ కుమార్,ఎస్ఏపీహెచ్‌వో డాక్టర్ సాయిబాబు,ఎంటమాలజీ ఏఈ తిరుపతి రాజులతో కలిసి సీజనల్ వ్యాధులపై సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు చేశారు.

హైడ్రా కమిషనర్‌ను కలిసిన ఎడ్ల సుధాకర్‌రెడ్డి

అంబర్‌పేట, ఆగస్టు 28: బాగ్‌అంబర్‌పేట డివిజన్ బతుకమ్మకుంట స్థలం విషయమై బీఆర్ఎస్ సీనియర్ నేత ఎడ్ల సుధాకర్‌రెడ్డి బుధవారం బుద్ధభవన్‌లో హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను కలిశారు. బతుకమ్మకుంటపై కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు, ఇతర కాంగ్రెస్ నాయకులు తప్పుడు పత్రాలు సమర్పించి తప్పుడు సమాచారం ఇచ్చారని కమిషనర్‌కు చెప్పారు. ఈ స్థలానికి సంబంధించి అసలు వాస్తవాలను క్షుప్తంగా వివరించి తగిన పత్రాలను కూడా అందజేయడం జరిగిందని తెలిపారు. ఇది ప్రైవేటు, కుష్కి ల్యాండ్ అని, ఈ భూమికి శిస్టు వసూలు చేసే వారని, దీనికి సంబంధించిన రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన టీఎస్ ఎల్ఆర్, సేతువారి కాపీ, 1960 ఆర్ ఓఆర్ మ్యుటేషన్ కాపీ, పట్టా పాస్ బుక్ కాపీలను హైడ్రా కమిషనర్‌కు ఇవ్వడం జరిగిందన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న హుమాయూన్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్

మెహిదీపట్నం ఆగస్టు 28: ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని హుమాయూన్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్ అన్నారు. హుమాయూన్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మైత్రీ,పీస్ కమిటీ సభ్యులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తుండటంతో పండుగల నిర్వహణలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి ఇన్‌స్పెక్టర్ సైదేశ్వర్ వివరించారు.

వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

మెహిదీపట్నం ఆగస్టు 28: ప్రజలకు ఇబ్బందులు లేకుండా అంతర్గత రోడ్లను నిర్మిస్తున్నామని జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు,నానల్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఎండీ. నసీరుద్దీన్ అన్నారు. బుధవారం నానల్‌నగర్ డివిజన్ సాలార్జంగ్ కాలనీలో వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్,డీఈఈ రామకృష్ణతో కలిసి పర్యవేక్షించారు.

రేపటిలోగా ప్రణాళిక సిద్ధం చేయండి: రంగనాథ్

ముషీరాబాద్, ఆగస్టు 28: అడిక్‌మెట్ డివిజన్ మణెమ్మ గల్లీలో నాలా, రోడ్డు ఆక్రమణలకు సంబంధించి రేపటిలోగా ప్రణాళిక సిద్ధం చేయాలని టౌన్‌ప్లానింగ్ అధికారులకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. స్థానికులు ఫిర్యాదు మేరకు టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి మణెమ్మ గల్లీ పర్యటించారు. రోడ్డు, నాలా ఆక్రమణకు గురైన తీరుపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. వాటిని వెంటనే తొలిం చేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలంటూ రంగనాథ్ సూచించారు. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదుపై స్పందించిన రంగనాథ్.. విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. రేపటిలోగా ప్రణాళిక సిద్ధం చేసి కూల్చివేతలు చేపట్టాలని టౌన్‌ప్లానింగ్ ఏసీపీ దేవేందర్‌ను ఆదేశించారు.

ఎస్సీ వర్గీకరణపై త్వరలో సుప్రీంకోర్టులో పిల్

అంబర్‌పేట, ఆగస్టు 28: రాజ్యాంగ విరుద్ధమైన ఎస్సీ వర్గీకరణపై త్వరలోనే సుప్రీంకోర్టులో పిల్ వేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ కన్వీనర్లు మన్నె శ్రీధర్, పి.బల్వంత్‌రావులు తెలిపారు. ఎన్నికల్లో మాలల ఓట్లు పొంది అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో మాలలకు అన్యాయం చేస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు ద్వారా తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. బుధవారం నల్లకుంట డివిజన్‌లోని సత్యానగర్ కమ్యూనిటీహాల్‌లో రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట యాక్షన్ కమిటీ నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 29 నుంచి గ్రేటర్‌లోని అన్ని డివిజన్లలో మాలల బస్తీ బాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

అలరించిన సినీ సంగీత విభావరి

నీల్‌వెల్ కార్పొరేషన్, ఆదర్శ ఫౌండేషన్, ఆర్ఆర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయగానసభలో నిర్వహించిన తెలుగు, హిందీ సినీ గీతాల విభావరి స్రోతలను అలరించింది. గాయనీ, గాయకులు ఆలపించిన మధురగీతాలు రంజింప చేశాయి. ఈ కార్యక్రమంలో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్త ముఖ్య అతిథిగా పాల్గొని పండిట్ అంజిబాబు, పన్నల బాల్‌రెడ్డి, కమలాకర శాస్త్రిను పురస్కారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొక్క భీంరెడ్డి, నీల్‌వెల్ కార్పొరేషన్ చైర్మన్ బండారు సుబ్బారావు, ఆమని పాల్గొన్నారు. – ముషీరాబాద్

ఫర్నీచర్ వర్క్‌షాప్‌లో అగ్నిప్రమాదం

అబిడ్స్, ఆగస్టు 28 : అనుమానాస్పదంగా ఓ ఫర్నీచర్ వర్క్ షాప్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న